మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ధాన్యం కేటాయించాలంటే అగ్రిమెంట్ తప్పనిసరి

- బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్ చేయని రైస్ మిల్లుకు ధాన్యం కేటాయించే ప్రసక్తే లేదు
- కేటాయించిన మిల్లులోనే ధాన్యం దించుకోవాలి వేరే చోట దించితే చర్యలు తప్పవు
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

రైస్ మిల్లర్లతో సమావేశమైన జిల్లా కలెక్టర్

వనపర్తి,ఏప్రిల్ 17, ప్రభాతవార్త: రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించాలంటే 10 శాతం బ్యాంకు గ్యారంటీతో పాటు అగ్రిమెంట్ చేసుకోవాల్సిందే అని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మిల్లర్లకు సూచించారు. శుక్రవారంసాయంత్రం ఐడిఓసి లోని సమావేశ మంది రంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా కోట్లాది రూపాయల వరిధాన్యం మిల్లులకు అడ్వాన్సుగా ఇస్తుందని అలాంటప్పుడు మిల్లర్లు కేటాయించే ధాన్యంలో 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని అదే విధంగాఅగ్రిమెంట్ చేసుకోవాలనిసూచించారు. బ్యాంకు గ్యారంటీ ఇవ్వని మిల్లులకు ధాన్యం కేటాయించబడదని స్పష్టం చేశారు. రబీ సీజన్‌లో ఇప్పటికే వరి కోతలు ప్రారంభమయ్యాయని, త్వరలో కొనుగోలు ప్రారంభించి బ్యాంక్ గ్యారంటీ ఇచ్చిన మిల్లులకు ధాన్యం కేటాయిం చడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటి వరకు కొంత వరకు బ్యాంకు గ్యారంటీ ఇచ్చారని అయితే ఇచ్చిన గ్యారంటికి తగ్గ వడ్లు మాత్రమే కేటాయించడం జరుగుతుందన్నారు. గతంలో డిఫాల్ట్ అయిన మిల్లులు త్వరగా క్లియర్ చేసుకొని ధాన్యం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మరికొంత గడువు ఇచ్చిందని, గత సీజన్ కు సంబంధించి పెండింగ్ బియ్యం త్వరగా ఎఫ్‌సిఐకి అప్పగించాలని తెలియజేశారు. ఇప్పటి వరకు బ్యాంకుగ్యారంటీ ఇవ్వని రైస్ మిల్లులు త్వరగా బ్యాంకు గ్యారెంటీ,అగ్రిమెంట్ ఇచ్చి వడ్లు తీసుకునేందుకు సిద్ధంగాఉండాలని కలెక్టర్ సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ టి.వినోద్ కుమార్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డియం సివిల్ సప్లై ఆంజనేయులు, మిల్లర్స్ అసోసియేషన్అధ్యక్షుడు శేఖర్‌రెడ్డిమిల్లర్లు పాల్గొన్నారు.

కాట్రవత్ సురేష్ కుటుంబాన్ని ఆదుకోవాలి

- జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌కు వినతి పత్రం అందజేసిన నాయకులు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : ఉస్మానియా యూనివర్సిటీ పీజీ విద్యార్థి డా.సురేష్ సీనియర్లు బాధ పెట్టడం, ర్యాగింగ్ అవమానం వల్లే భరించలేక మనోవేదనకు గురై మృతి చెందారని, మృతికి కారణమైన వారిపైన చట్టరీత్యా చర్య తీసుకోవాలని హెచ్ఓడి రమేష్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ మేరకు జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ. 50 లక్షలు అందజేయాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కోడ్గల్ యాదయ్య, ఇంతియాజు ఖాన్, పాండు నాయక్, సతీష్ నాయక్, రవి నాయక్, వెంకటయ్య పాల్గొన్నారు.

జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఎస్టీల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించవద్దు

- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్

పిల్లలమర్రి ఫోటో ఫ్రేమ్‌ను జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్‌కు అందజేస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: అణగారిన వర్గాలైన ఎస్‌టిలకు ప్రభుత్వం అమలు చేస్తున్న కేంద్ర,రాష్ట్ర పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని, జాతీయ ఎస్.టి.కమిషన్ సభ్యు లు జాటోత్ హుస్సేన్ అధికారులకు సూచించారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా పర్యటనలో భాగంగా మహబూబ్ నగర్ రూరల్ మండలం లాల్యా నాయక్ తండా, హన్వాడ మండలం రాము నాయక్ తండాలను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన గ్రామ సభలలో పాల్గొన్నారు.తండాల్లో పర్యటన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వివిధ శాఖల అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఎస్.టి కమిషన్ కోర్ట్ తో సమానం అని,ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ లాగా పని చేస్తుందని ,సమస్యను సమయ బద్ధంగా పరిష్కారం చేస్తుందని తెలిపారు.ఎస్‌టి కమిషన్ కార్యాలయం దక్షిణ భారత దేశంలో లేదని,త్వరలో హైదరాబాద్‌లో కార్యాలయం ఓపెన్ చేస్తుందని అన్నారు. జిల్లాలో గ్రీవెన్స్ సెల్ ద్వారా సమస్యలు పరిష్కారం కు చర్యలు తీసుకోవాలని,ఆన్ లైన్ చేసి ఫిర్యాదులు పరిష్కరించాలనిసూచన చేశారు.ఎస్‌టిలు తమ సమస్య పరిష్కారం కాకుంటే ఎస్.టి. కమిష న్‌కుఆన్ లైన్‌లో,మెయిల్ ద్వారా దరఖాస్తు, ఫిర్యాదు చేసుకుంటే సంబంధిత ఉన్నతాధికారులను పిలిపించి పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు.జాతీయ ఎస్.టి.కమిషన్‌లో 5 గురు సభ్యులకు గాను 4 గురు సభ్యులు ఉన్నారని తెలిపారు.ఎస్.టి.లకు సంబంధిం చిన ఎటువంటి సమస్యల నైనా అధికారులు నిర్లక్షం లేకుండా తమ పరిధిలో సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. సమావేశంలో గిరిజన సంక్షేమం ,విద్య, వైద్యం, ఎస్.టి.లపై అత్యాచార కేసులు, పరిహారం,అటవీభూములు,ఫిర్యాదుదారులు కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదుల పై సమావేశంలో చర్చించిసూచనలు చేశారు. కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్ కింద పెళ్లి చేసుకున్న ఆడ బిడ్డలకు ఆర్థిక సహాయం జాప్యం కావడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. పిఎం. జన్ మన్ కింద చెంచులకు జిల్లాలో మంజూరి జరిగి పూర్తి అయిన ఇండ్లను లబ్దిదారులకు అప్పగించాలని ఆదేశించారు. యార్లోనిపల్లిలో లబ్ధిదారునికి పూర్తి అయిన ఇల్లు వెంటనే 10 రోజుల్లో అందించాలని అన్నారు. జిల్లాలో పిఎం. జన్ మన్ కింద చెంచులకు మంజూరు అయిన 256 ఇండ్లు వెంటనే మొదలు పెట్టాలని,కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్నట్లు, గృహ నిర్మాణ అధికారులు అలక్ష్యం లేకుండా వేగవంతం చేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ కింద 42 రోడ్డు పనులు 2022 లో మంజూరి జరిగి 22 పురోగతిలో,19 టెండర్ స్టేజ్‌లో, 3 పూర్తి అయినట్లు అధికారులు వివరించారు. రోడ్డు పనులు గిరిజన శాఖ ఇంజనీరింగ్, ఆర్‌బి,పంచాయతీ రాజ్ శాఖల అధికారులు త్వరగా పూర్తి చేయాలని, కాంట్రాక్టర్‌లకు బిల్లులు చెల్లించాలని అన్నారు. అటవీ శాఖ ద్వారా 175ఎకరాలు ఆర్ఓఎఫ్ ఆర్ కింద 106 క్లైయిమ్‌లు రాగా మొదటి దశలో 89 మందికి,రెండవ దశలో 19 మందికి పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. అటవీ భూముల వివాదాలు సంబంధించి అటవీ, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా కలిసి పరిష్కారం చేయాలని అన్నారు.మహబూబ్ నగర్ ఏనుగొండలో దళితులుకొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూముల్లో అటవీ శాఖ చెట్లు పెంచుతున్నారని దళిత నాయకులు సమావేశంలో ప్రస్తావించగా 15 రోజుల్లో అటవీ,రెవెన్యూ శాఖల అధికారులు జాయింట్ సర్వే చేపట్టాలని కమిషన్ సభ్యులు ఆదేశించారు. జిల్లాలో మొబైల్ సిగ్నల్ లేని చోట టవర్ లు ఏర్పాటు చేసేందుకు బి.ఎస్. ఎన్ ఎల్ అధికారులు సర్వే చేసి రిపోర్ట్ అందించాలని ఆదేశించారు.జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయి, ఇందులో సాధారణ డెలివరీలు ఎన్ని, సిజేరియన్‌లు -మిగతా4లో..

సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

- ఈనెల 20 నుంచి 26 వరకు సంక్షేమ వారోత్సవాలు
- గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఏప్రిల్17, ప్రభాతవార్త: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్స వాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ పిలుపునిచ్చారు.సంక్షేమ వారోత్స వాల నేపథ్యంలో చేయాల్సిన కార్యక్రమాలపై ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల జిల్లా అధికా రులు, వసతి గృహాల వార్డెన్లతో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ఆయా సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలపై సంబంధిత వార్డెన్ లతో కలెక్టర్ చర్చించారు. ఆయా వసతి గృహాల్లో వసతికి మించి విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే అదనపు సౌకర్యాలు కల్పించేందుకు ప్రతిపాదనలు చేసి పంపాలన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, ఇతర నిధులతో సంక్షేమ వసతి గృహాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 20న మొదటి రోజు ఆయా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై జిల్లా స్థాయిలో సమావేశం నిర్వ హించి లబ్ధిదారులకు అవగాహన కలిగించాలన్నారు. ఈనెల 21నవసతి గృహాలలో ఉండి వెళ్లిన విద్యా ర్థులకు మండల స్థాయిలో కెరీర్ గైడెన్స్ పై కౌన్సి లింగ్ కార్యక్రమాలునిర్వహించాలన్నారు. 22న ఆయా వసతిగృహాలలో నీటివసతి, విద్యుత్, సీసీ కెమెరాలు, పెయింటింగ్,మరుగుదొడ్ల నిర్వహణ, తదితర మైనర్ రిపేర్‌లను చేయించేందుకు వీలుగా ప్రతిపాదనలు సిద్ధంచేయాలన్నారు.23న పేరెంట్, టీచర్స్ మీటింగ్ ను మండల స్థాయిలో నిర్వహించాలన్నారు. ఈనెల 24న స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలపై ఇంటర్ చదివిన విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఏటీసీ వద్దకు తీసుకెళ్లి ఎంప్లాయిమెంట్ జనరేషన్ అవగాహన కార్యక్రమాలునిర్వహించాలన్నారు. ఈనెల 25న ఉమ్మడి జిల్లా స్థాయిలో అచ్చంపేట వద్ద వసతి గృహాల విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహి స్తుండగా, గద్వాల కలెక్టరేట్లో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫుడ్‌సేఫ్టీ, ఆరోగ్యంపై అవగాహన కలిగించాలన్నారు. ఈనెల 26న మండల స్థాయిలో పెద్ద గ్రామపంచాయతీలలో బడిబాట అవగాహన, ఇతరకార్యక్రమాలు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్‌పాషా, డిడబ్ల్యుఓ సునంద, ఇతర అధికారులు, వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

పేద గిరిజన విద్యార్థి చనిపోతే పట్టించుకోరా..?

- ఉస్మానియా మెడికల్ కాలేజీలో పీజీ వైద్య విద్యార్థి సురేష్ మృతి అత్యంత బాధాకరం
- మెడికల్ కాలేజ్ సిబ్బంది, ప్రభుత్వం స్పందించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం
- మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి

జడ్చర్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : జడ్చర్ల మండలం పలుగుగడ్డ తండాకు చెందిన పీజీ వైద్య విద్యార్థి సురేష్ మృతి పట్ల మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సురేష్ కి ఎస్వీఎస్ కాలేజ్‌లో ఎంబీబీఎస్ సీటు వచ్చినసందర్భంలో అభినందించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.పలుగుగడ్డ తండాలో సురేష్ పార్థివ దేహానికి పూలమాల వేసి మాజీ మంత్రి నివాళుల ర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎంతో కష్టపడి చదివి ఉస్మానియాలో పీజీ సీటు సాధించిన సురేష్ అనుమానాస్పదంగా మృతి చెందడం బాధాకరం అన్నారు.పేద గిరిజన విద్యార్థి చనిపోతే మెడికల్ కాలేజ్ సిబ్బంది,ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరికి ఈ ఘటన నిదర్శనమని మండిపడ్డారు. సురేష్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, నాయకులు నాగిరెడ్డి, ఇమ్ము తదితరులు ఉన్నారు.

మృతి చెందిన వైద్య విద్యార్థి సురేష్‌కు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి

మండలంలో నెలకొన్న సమస్యలపై అడిషనల్ కలెక్టర్ ఆరా

సమస్యలపై అడిగి తెలుసుకుంటున్న అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్

అచ్చంపేట,ఏప్రిల్ 17 ప్రభాతవార్త: మండలంలో నెలకొన్న సమస్యలపై అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ పర్యవేక్షణ చేశారు. శుక్రవారం బల్మూరు మండలంలోని బాణాల గ్రామపంచాయతీ సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పర్య వేక్షించారు. ఉపాధి కూలీలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ కూలీ డబ్బులు విషయంలో తగు చర్య తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయతీలో పురో గతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులు ఇండ్లను త్వరితగతిన పూర్తిచేసుకోవాలని పలుసూచనలు చేశారు. గ్రామ పంచాయతీ లోని ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. చెడు అల వాట్లకు దూరంగా ఉండాలని వారిలో సామాజిక స్పృహ కలిగేలా చూడాలని స్పష్టం చేశారు.అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.అందులో భాగంగానే బల్మూరు మండలం కేంద్రంలోని ప్రాథమికఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాలుగా వైద్య సదుపాయాలు అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ,ఎంపీడీవో, ఎంపిఓ, హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే లే అవుట్లకు అనుమతులు

నారాయణపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా లో ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ లేఅవుట్లకు అనుమతులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన డిస్ట్రిక్ట్ లే అవుట్ కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,లే అవుట్ల అను మతుల జారీ విషయంలో అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. అనుమతుల కోసం కమిటీ ముందుకు వచ్చిన జిల్లా కేంద్రానికి సంబం ధించిన నాలుగు లేఅవుట్ దరఖాస్తులపై సంబంధిత అన్ని శాఖల అధికారుల నుండి క్లియరెన్స్ వివరాలను ఆయన పరిశీలించారు. అనంతరం కమిటీ నిర్ణయాల ప్రకారం నాలుగు లే అవుట్లలో రెండు లే అవుట్లకు అనుమతులు మంజూరు చేయగా,మిగతా రెండు లే అవుట్ల దరఖాస్తులను నిరాకరించారు .ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ బ్రహ్మానందరెడ్డి, డీటీసీపీ ఓకిరణ్,తహసీల్దార్ అమరేంద్ర కృష్ణ, ఆర్‌బి, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

విద్యా కమిటీ సభ్యులు వర్సెస్ గ్రామ పెద్దలు

వంగూరు తెలంగాణ పబ్లిక్ పాఠశాల ప్రహరి గోడ నిర్మాణంలో ఏకపక్ష నిర్ణయం

అధికారుల సమక్షంలో నిర్మాణాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

వంగూరు, ఏప్రిల్17 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా రాష్ట్రంలో రెండు మండలాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లను 4పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. సీఎం స్వంత మండలం వంగూరులో రెండు స్కూల్‌లను ఒకటి వంగూరు మండల కేంద్రంలో రెండవది పోల్కంపల్లి పాఠశాలలుగా ప్రభుత్వం మంజూరు చేసింది.ఒక్కో పాఠశాలకు 15 కోట్ల నిధులలో అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని వసతులు కల్పించి గ్రామీణ పేద మధ్య తరగతి విద్యార్థులకు గుణాత్మక విద్యా అందించాలని ప్రభు త్వం సంకల్పం.ఈ నిధులను సక్రమంగా, కాంట్రాక్టర్ లేకుండా విద్యార్థుల తల్లితండ్రులుచే కమిటీ ఏర్పాటు చేసుకొని నిర్వహించుకోవాలని నిబంధనలు ఉన్నాయి.ఈ తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో ఒకే ఆవాసంలోని అన్నిపాఠశాలలను ఒకే ప్రాంణంలోనిర్వహించాని నిర్ణయించారు. వంగూరు మండలం కేంద్రంలో రెండు ప్రాథమిక పాఠశాలలు (పీస్‌బాలికలు, పీస్ బాలురు),రెండు ఉన్నత పాఠశాలలు (జిల్లా పరిషత్ బాలికలు, జిల్లా పరిషత్ బాలురు), కస్తూరిబా పాఠశాల, జూనియర్ కాలేజీ మొత్తం ఆరు విద్యా సంస్థలు ఒకే క్యాంప్‌లో నిర్వ హించాలి.అన్ని పాఠశాలల నుండి 30 మంది సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేశారు. ఈ 30 మంది సభ్యులలో ఆరుగురు 6క్రియాశీలక సభ్యులకు ఆర్థిక లావదేవిలను నిర్వ హించుటకు చెక్ పవర్ ఇచ్చుటకు కమిటీ తీర్మానం చేసినారు. ఈ కమిటీ ప్రతి బుధవారం సమావేశం నిర్వహించి పనుల విషయాలపై తీర్మానాలు చేసి మెజార్టీ సభ్యుల ఆమోదం తర్వాత పనులు మొదలు పెట్టాలి.ఈ కమిటీలో అన్ని విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులు విధిగా హాజరై వారి సమక్షంలో తీర్మానాలు జరగాలి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్వీనర్ గా, మిగతా వారు సభ్యులుగా ఉంటారు. పనుల నిర్వహణకు ఈ ఆరు విద్యాసంస్థలో ఒక ఉపాధ్యాయుడిని అస్టెంట్ నోడల్ ఆఫీసర్‌గా డిప్యూ టీషన్ పై నియమించుకొవాలి.వంగూరు టీపీస్ పాఠశాల అస్టెంట్ నోడల్ ఆఫీసర్ గా ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఒక ఉపాధ్యాయుడిని నియ మించారు. నిబంధనల ప్రకారం జూనియర్ కాలేజీ లెక్చరర్ లేదా ఉన్నత పాఠశాలల నుండి స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ పద్ధతిలో జిల్లా డీఈఓ,కలెక్టర్ అనుమతితో నియమించాలి. ఇదే విధానంతో ఆరుట్లలో ఉన్నత పాఠశాల నుండి స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడిని నియ మించారు.కాని వంగూరు టీపీస్ లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిని అస్టెంట్ నోడల్ ఆఫీసర్‌గా నిబంధనలకు విరుద్ధంగా నియామకం జరిగింది.అసిస్టెంట్‌నోడల్ ఆఫీసర్ మండలంలోని రెండు టీపీస్ పాఠశాలలను పర్యవేక్షణ చేయాలి.కాని టీపీస్ వంగూరు కన్వీనర్, అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ మరియు కమిటీ కుమ్మకై ఏక పక్షంగా తీర్మానాలు చేసి పనులు చేస్తున్నారు. టీపీస్ లో జరిగే నియా మకాలు తమ అనునాయులకు ఇచ్చుకుంటున్నారు. విద్యా సంవత్సరం ముగుస్తున్న ఇప్పటి వరకు స్కూల్ బస్సు రాలేదు.ఈ పాఠశాలకు మిగతా పాఠశాలల కంటే ఎక్కువ స్థలం 12ఎకరాలు ఉన్నది. ఈ స్థలం వంగూరు ఆరాధ్య దేవత గెల్వలాంబ దేవాలయం దగ్గరగా ఉన్నది. ప్రతి సంవ త్సరం శ్రావణ మాసంలో బోనాలు పెద్ద ఎత్తున జరుగుతాయి. కావున జాతర సమయం భక్తుల రాక పోకలకు వీలుగా కొంత స్థలాన్ని విడిచి కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయాలని గ్రామ పంచాయతీ మరియు గ్రామ పెద్దలు స్కూల్ యాజమాన్యాన్ని కోరినారు. కాని కన్వీనర్, అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ కమిటీ సభ్యులను గ్రామ పెద్దలపైకి ఉసికొల్పి గొడవలు సృష్టించారు.నిబంధనల ప్రకారం జూనియర్ కాలేజీ లెక్చరర్ లేదా ఉన్నత పాఠశాలల నుండి స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ పద్ధతిలో జిల్లాడీఈఓ,కలెక్టర్ అనుమతితో నియమించాలి. ఇదే విధానంతో ఆరుట్లలో ఉన్నత పాఠశాల నుండి స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడిని నియమించారు.కాని వంగూరు టీపీస్‌లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యుడిని అస్టెంట్‌నోడల్ ఆఫీసర్‌గా నిబంధనలకు విరుద్ధంగా నియా మకం జరిగింది.అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ మండలంలోని -మిగతా4లో..

జిల్లా కోర్టు భవన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

పోర్టు ఫోలియే జడ్జి, హైకోర్టు న్యాయమూర్తి ఎన్వీ శ్రవణ్ కుమార్

ఫోర్ట్ పోలియో జడ్జి, హైకోర్టు న్యాయమూర్తులని మర్యాద పూర్వకంగా కలిసిన మహబూబ్‌నగర్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

మహబూబ్‌నగర్, ఏప్రిల్17, ప్రభాతవార్త: మహబూబ్నగర్ నూతన జిల్లా కోర్టు భవన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని పోర్ట్ ఫోలియో జడ్జి హైకోర్టు న్యాయమూర్తి ఎన్వీ.శ్రవణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం హైకోర్టులోని తన ఛాంబర్ లో మహబూబ్‌నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జిల్లా వార్షికోత్సవనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మహబూబ్నగర్‌బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులతో పాటు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా పోర్టు ఫోలియో జడ్జి,హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మహబూబ్నగర్ బార్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. వచ్చేనెలలో దేవరకద్ర జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభమవుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. జూనియర్ న్యాయవాదులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయా లని వారిని ప్రోత్సహించి న్యాయమూర్తుల అయ్యేవిధంగా తయారు చేయాలని హైకోర్టు న్యాయమూర్తులు మహబూబ్‌నగర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్ రావుకి సూచించారు.అనంతరం మహబూబ్నగర్ బారాసోసియేషన్ కమిటీ సభ్యులు హైకోర్టు న్యాయమూర్తులు కే లక్ష్మణ్, మాధవి దేవి,నర్సింగ్‌రావులను మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించి జిల్లా కోర్టు వార్షికోత్సవానికి రావాలని ఆహ్వానించారు. హైకోర్టు న్యాయమూర్తులు పాలమూరు బార్ నూతన కమిటీకి శుభా కాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగానే హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబర్ ఇటీవల ఎన్నికైనహనుమంత్‌రెడ్డిని,హైకోర్టు బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన డిఎల్ పాండుని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా బార్ సోసియేషన్ అధ్యక్షులు ఆనందరావు, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటయ్య,కోశాధికారి రాజుగౌడ్,సహాయ కార్యదర్శి సబిత, లేడీ రిప్రజెంటేటివ్ ధనలక్ష్మి, కల్చరల్ సెక్రెటరీ శశిబాబు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు ఉప ఎన్నికకు సర్వం సిద్ధం

పోలింగ్ బూత్‌ను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ ఫణీంద్రరెడ్డి

పోలింగ్ బూత్‌ను సందర్శిస్తున్న అడిషనల్ కలెక్టర్ ఫణీంద్రరెడ్డి

మక్తల్ టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: మక్తల్ మండల పరిధిలోని చందాపూర్ మరియు తిరుమలాపూర్ సంబంధిత ఆరో వార్డు ఉప ఎన్నిక ఉండటంతో అడిషనల్ కలెక్టర్ ఫణీంద్ర సందర్శించడం జరిగింది. ఈరాష్ట్రంలో వాయిదా పడ్డ ఒకేఒక ఉపఎన్నిక కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. గత ఎన్నికల సమయంలో ఆరో వార్డుకు సంబంధించిన బిజెపిఅభ్యర్థి మరణించడంతో ఈ ఉపఎన్నిక అనివార్యం అయింది. తదనుగుణంగా సజావుగా ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రశాంతంగా జరిగేటట్లు తగు చర్యలు తీసుకోవాలని మక్తల్ మున్సిపాలిటీ కమిషనర్ జి నర్సయ్యకుసూచించారు.ఎన్నిక విధానంలో ఎలాంటి అవకతవకలు లేకుండా చూసుకుని సజావుగా జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఆరో వార్డులో మొత్తం ఓటర్ల సంఖ్య 1453 ఉండగా పురుషుల సంఖ్య 728 కాగా స్త్రీలు 725 మంది ఉన్నారు. పోలింగ్ కేంద్రంలో 14 మంది సిబ్బంది పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కమిషనర్ జి.నర్సయ్య,మున్సిపాలిటి ఇంజనీర్ నాగశివ, మున్సిపల్ మేనేజర్ గులాం ఖాదర్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్ రవి ,టౌన్ ప్లానింగ్ అధికారి కిరణ్ కుమార్‌గౌడ్ ,శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ చెన్నకేశవులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశలను కొనసాగించాలి

- పియూలో 70% విద్యార్థినులు చదువుతున్నారంటే పూలే కృషి
- పియు ఉపకులపతి శ్రీనివాస్
- ఘనంగా మహనీయుల జయంతి

మాట్లాడుతున్న వీసీ శ్రీనివాస్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్17 ప్రభాతవార్త: అంబేద్కర్ ఆశల ను కొనసాగించాలని, మహనీయుల అడుగుజాడల్లో నడవాలని పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి శ్రీనివాస్ సూచించారు. పాలమూరు విశ్వవిద్యాలయం సెంట్రల్ లైబ్రరీ ఆడిటోరియంలో శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు మహనీయుల జయంతి ఎస్సీ, ఎస్టీసెల్, బీసీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ॥ జిఎన్. శ్రీనివాస్ పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ॥ పి రమేష్ బాబు మిగతా కీనోట్ స్పీకర్స్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ప్రొ॥ జిఎన్‌శ్రీనివాస్ మాట్లాడుతూ పాలమూరు విశ్వవిద్యా లయంలో చదువుతున్న విద్యార్థులు చాలా బీద కుటుంబాల నుంచి వచ్చిచదువుతున్న వారే కాబట్టి పాలమూరు విశ్వవిద్యాలయం నుండి కేవలం సిలబస్ కాకుండా అడిషనల్ స్కిల్స్ నేర్చుకోవడానికి టెక్నికల్ స్కిల్స్ ఆర్గనైజేషన్ స్కిల్స్ లీడర్షిప్ స్కిల్స్ నేర్చుకుని విద్యార్థులు డా. బి.ఆర్ అంబేద్కర్ లాగా కష్టపడి చదివి మంచి -మిగతా4లో..

దోస్త్ నోటిఫికేషన్ విడుదల

విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్
డా. కె. రమా ఓబులేసు

వడ్డేపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026,27 విద్యా సంవత్సరంలో సీట్ల భర్తీకి డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ విడుదలైనట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రమా ఓబులేసు తెలిపారు. ఏప్రిల్ 15 నుంచి మే 7 వరకు తొలి విడతలో సీట్ల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. మూడు దశల్లో సీట్ల కేటాయింపు ఉంటుందని, సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కళాశాలల్లో జూన్ 20 నుంచి 27 మధ్యలో అడ్మిషన్లు తీసుకోవాలన్నారు. మొదటి విడతలో ఏప్రిల్ 30 నుండి మే 8 వరకు వెబ్ ఆప్షన్లు పెట్టుకోవాలని, మే 14న తొలి దశ సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. రెండో దశలో మే 15 నుంచి మే 16 వరకు వెబ్ ఆప్షన్లు పెట్టుకోవాలని మే 30న సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. మూడో విడతలో మే 31 నుండి జూన్ 16 వరకు వెబ్ ఆప్షన్లు పెట్టుకోవాలని జూన్ 20న సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

దళారులను నమ్మి రైతులు నష్టపోవద్దు

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

వడ్డేపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : రాజోళి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి, పంట నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తాము కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు దళారులకు అమ్ముకొని నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే రైతులు తమ పంటను విక్రయించుకోవాలని, తద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన కోరారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, రాజోలి సర్పంచ్ గంగిరెడ్డి, రాజోలి ఎస్సై గోకారి, రాజోలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దస్తగిరి, వ్యవసాయ అధికారులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహా ప్రతిష్టకు ఏర్పాట్లు

ఉప్పరపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత
డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు ప్రత్యేక పూజలు

ఉప్పునుంతల,ఏప్రిల్17 ప్రభాతవార్త :మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు చేశారు. సిఎం ప్రవాసి ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ రేసోజ్ శ్రీనివాసాచారిలు గ్రామస్తులతో కలిసి స్థలాన్ని పరిశీలించి పూజ కార్యక్రమం నిర్వహించారు. త్వరలోనే అందరి సహకారంతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థల దాతలు సంగి రెడ్డి వెంకట్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, విగ్రహదాత రాజుకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ సీఎం ప్రవాసి ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జఅమరేందర్‌రెడ్డి వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటయ్య,లక్ష్మి,పర్వతాలు, గ్రామస్తులు భాస్కర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, వెంకటేశ్వరరావు,వెంకట్ రెడ్డి,అమరేందర్ రెడ్డి,దాసు,శేఖర్ గౌడ్,పానుగంటి పర్వతాలు, శివరాజు, పానుగంటి ఆంజనేయులు, కడారి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అవమానంపై క్షమాపణ చెప్పాలి

కోరం శివరాజ్ రెడ్డి

నారాయణపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు కోరం శివరాజ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ వేదికగా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించినందుకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం దశాబ్దాల పోరాటం, వేలాది మంది త్యాగాల ఫలితమని ఆయన పేర్కొన్నారు. అలాంటి ఉద్యమాన్ని విభజనతో పోల్చడం చరిత్రను అవమానించడమేనన్నారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని, దీనిని బీజేపీ తట్టుకోలేకపోతుందన్నారు. తేజస్వి సూర్య వ్యాఖ్యలను బీజేపీ అధిష్టానం ఖండించి పార్టీ వైఖరిని స్పష్టం చేయాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలు దీన్ని బీజేపీ అధికారిక అభిప్రాయంగా భావిస్తారని హెచ్చరించారు. తెలంగాణ నుంచి గెలిచిన ఎంపీలు ఈ విషయంపై మౌనం పాటించడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ గౌరవాన్ని తాకట్టు పెట్టే నాయకత్వాన్ని ప్రజలు ఎప్పటికీ క్షమించరని అన్నారు. రాష్ట్ర హక్కులు, ఆత్మగౌరవంపై దాడి చేసే వారిని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొంటామని స్పష్టం చేశారు తెలంగాణను అవమానిస్తే సహించబోమని హెచ్చరించారు.

సిపిఆర్‌పై అవగాహన

సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకట్ రెడ్డి

ఉప్పునుంతల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉప్పునుంతల పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక రైతు వేదిక లో గోల్డెన్ అవర్ ,సిపిఆర్ ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరికైనా గుండె ఆగిపోతున్నప్పుడు సిపిఆర్ చేసి ప్రాణాలను కాపాడు కోవచ్చునని వివరించారు. సిపిఆర్ చేసే విధానంపై వైద్య అధికారి ణి డాక్టర్ స్వప్న, ఎంపి హెచ్ మధు నాయక్ వివరించారు. వాహన చోదకులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతనిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక తహశీల్దార్ అద్దంకి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అద్దంకి సునీత మాట్లాడుతూ ప్రతి వాహన చోదకులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, ఎవరికైనా గుండె ఆగిపోతుందని తెలిసిన వెంటనే అత్యవసరంగా సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడాలని అమె సూచించారు. ఈ అవగాహన సదస్సులో తహసీల్దార్ అద్దంకి సునీత, ఎంపిడిఓ రేవత్ రెడ్డి, వైద్య అధికారిణి డా. స్వప్న, గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి,సూరం ప్రశాంత్ రెడ్డి (బిట్టు), అంతటి శేఖర్ గౌడ్, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గోల్డెన్ అవర్‌లో స్పందిస్తే ప్రాణాలు కాపాడవచ్చు: ఎస్సై

గోల్డెన్ అవర్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

దామరగిద్ద, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా దామరగిద్ద ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో అంబులెన్స్ డ్రైవర్లు, స్వయం సేవకులకు ఫస్ట్ ఎయిడ్, గోల్డెన్ అవర్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే వచ్చే మొదటి గంటను గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని, ఈ సమయంలో సరైన వైద్య సహాయం అందిస్తే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడంతో పాటు ప్రమాదాల సమయంలో బాధితులకు తక్షణ సహాయం చేయడం సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా గాయపడిన వారిని సురక్షి తంగా ఆసుపత్రికి తరలించడం, రక్తస్రావాన్ని నియంత్రించడం, శ్వాసక్రియలను పరిశీలించడం వంటి ముఖ్యమైన ఫస్ట్ ఎయిడ్ పద్ధతులపై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో అంబులెన్స్ డ్రైవర్లు, స్వయం సేవకులు స్థానికులు పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం

వినతిపత్రం సమర్పిస్తున్న ఉద్యోగ,ఉపాధ్యాయ జేఏసీ నాయకులు

మాట్లాడుతున్న పీఆర్‌టీయూ టీఎస్,యూటీఎఫ్ సంఘాల నేతలు

నిరసన తెలుపుతున్న ఉద్యోగ సంఘాల నాయకులు

భూత్పూర్,ఏప్రిల్ 17,ప్రభాతవార్త:ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏ,పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా ప్రభుత్వానికి నివేదికలు పంపాలని కోరుతూ 64డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని శుక్రవారం తెలంగాణ ఉద్యోగ,గెజిటెడ్ ఉపాధ్యాయ,పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) ఆధ్వర్యంలో ఉద్యోగ,గజిటెడ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు,సభ్యులు భూత్పూర్ తహసీల్దార్ కిషన్‌నాయక్‌కు సమర్పించారు.టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని స్థాయిల ఉద్యోగులు భోజన విరామ సమయంలో రాష్ట్ర ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా నల్లబాడ్జీలు ధరించి నిరసనలు తెలపాని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు సురేష్ రెడ్డి,యూటీఎఫ్ జిల్లా నాయకుడు వెంకటేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల డీఏతో పాటు పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని,తెలంగాణ రెండో పీఆర్సీ నివేదికను తెప్పించుకుని 51శాతం పిట్‌మెంట్ వెంటనే అమలు చేయాలని,ఈహెచ్ఎస్ విధివిధానాలను రూపొందించి అమలు చేయాలని,రిటైర్డ్ అయిన ఉద్యోగులకు బకాయిలు వెంటనే చెల్లించాలని,సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.ఉద్యోగ,గెజిటెడ్ ఉపాధ్యాయులు,రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ కోసం టీజీఈజేఏసీ రూపొందించిన 64డిమాండ్ల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించిందని వారు పేర్కొన్నారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మార్వో కిషన్‌నాయక్‌కు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు కృష్ణ,యాదయ్య,రేవతి,లింగం గౌడ్,సాయిరాంరెడ్డి, సాయిరాం, ఖాదరయ్య,వెంకట్‌నారాయణ,బాల్‌రెడ్డి,అంజనేయులు,జెట్టి రామస్వామి,కనకమ్మ ఇతర అన్ని స్థాయిల ఉద్యోగులు పాల్గొన్నారు.

నవాబుపేట,ఏప్రిల్ 17 ప్రభాతవార్త : సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీజీఈ జెఏసి ఆధ్వర్యంలో శుక్రవారం నవాబుపేట మండల కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందించి నిరసన వ్యక్తం చేశారు. సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను అమలులోకి తీసుకువచ్చే వరకు అలుపెరగని పోరాటం చేస్తామని టిసిటిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరికంటి రాములు మండల ప్రధాన కార్యదర్శి పాశం గోపాల్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం యునైటెడ్ పెన్షన్ స్కీమును ప్రకటించి అన్ని రాష్ట్రాల్లోను అమలుచేసే విధంగా ముందుకు వెళ్లాలని ఉద్యోగ ఉపాధ్యాయులు ఏ విధమైన కంట్రిబ్యూషన్ చెల్లించకుండా పాత విధానంలోనే పాత పెన్షన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2వ పిఆర్‌సి కమిషన్ రిపోర్టు తెప్పించి జూన్ రెండు లైపు అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, ఉద్యోగుల పెన్షనర్ల ఆరోగ్య కార్డులు అమలు చేయాలని,1.9.2004 కంటే ముందు నియమితులైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్స్ స్కీం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిసిటిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరికంటి రాములు, మండల ప్రధాన కార్యదర్శి పాశం గోపాల్, వివిధ సంఘాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు యాదయ్య, భూపతి సింగ్, బి. శ్రీనివాసులు,ఆంజనేయులు, సుధీర్ శ్రీనివాసులు, శ్యాంసుందర్ రెడ్డి నవ్య నాయక్, రమాకాంత్ ,నర్మద ,ప్రకాష్, రెవెన్యూ ఆఫీస్ జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల,ఏప్రిల్ 17 ప్రభాతవార్త :రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి భోజన సమయంలో ఆసుపత్రి ముందు నిరసన చేశారు. ఉప్పునుంతల క్లస్టర్ రైతువేదికవద్ద తెలంగాణఉద్యోగుల జెఏసి రాష్ట్ర కార్యవర్గం పిలుపుమేరకు ఉద్యోగ, ఉపాధ్యాయులు కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో నిరసన తెలుపుతూ ఉప్పునుంతల తహసీల్దార్ అద్దంకి సునీత, ఎంపిడిఓ రేవత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. జూన్ 2 వరకు పిఆర్సి అమలు చేయాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్ని క్లియర్ చేయాలని, హెల్త్ కార్డ్స్ తక్షణమే తక్షణమే అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ విధానంను పునరుద్ధరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఉప తహసీల్దార్ రమేష్ నాయక్ అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యోగులు పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, వైద్య అధికారిణి డా. స్వప్న, పిఆర్‌టియు నాయకులు మేడిపూర్ మల్లికార్జున్ తెలంగాణ ఉద్యోగుల సంఘం చైర్మన్ కనకటి గణేష్,ఉప తహసీల్దార్ రమేష్ నాయక్, రెవెన్యూ సిబ్బంది బాల్ రాం నాయక్, అబ్రహోర్, రామకృష్ణ, ఉపాధ్యాయులు నీలం శ్రీధర్, పోకల సతీష్, శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా, జగదీష్, చంద్రశేఖర్, ఫార్మాసిస్టు కుమార చారి, ఉపాధ్యాయులు, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణపేట,ఏప్రిల్ 17 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు ఈ సందర్భంగా పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. జూన్ 2, 2026లోపు పీఆర్సీని అమలు చేయాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను ఒకేసారి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. నూతన హెల్త్ కార్డు పథకాన్ని అమలు చేయాలని, రిటైర్డ్ ఉద్యోగులకు వారి ప్రయోజనాలను వెంటనే చెల్లించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు మండల తహసీల్దార్ చింత రవికి మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, జేఏసీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎర్రవల్లి ఏప్రిల్ 17, ప్రభాతవార్త : ఎర్రవల్లి మండల పరిధిలోని వీరాపురం గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే 51 ఫిట్మెంట్ తో పిఆర్సి, 5డి ఏ లను ఓ పి ఎస్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు ఎర్రవల్లి మండల అధ్యక్షుడు పుల్లయ్య, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం రాజేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నర్వ,ఏప్రిల్ 17 ప్రభాతవార్త : ప్రభుత్వము ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని,కాలయాపన చేస్తూ దాటవేసే ప్రయత్నం చేస్తే ఉద్యమం ఉధృతం చేస్తామని పి ఆర్టియు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సదన్ రావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ కమిటీ (టిజిఈ జేఏసి) పిలుపు మేరకు శుక్రవారం పిఆర్టియు నర్వ మండల అధ్యక్షుడు సూరం వెంకటేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో కలిసి తహసిల్దార్ మల్లారెడ్డికి మెమోరండం సమర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సదన్ రావ్ మాట్లాడుతూ, ఉద్యోగులు,ఉపాధ్యాయుల సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పీఆర్సీ అమలు,పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఈహెచ్ఎస్ (ఈ హెచ్ ఎస్) ద్వారా మెరుగైన వైద్య సేవలు, సీపీఎస్ (సిపిఎస్) రద్దు చేసి ఓపీఎస్ (ఒపిఎస్) పునరుద్ధరణ వంటి ప్రధాన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్ బిల్లులు డీఏ, మెడికల్ రీయింబర్స్ మెంట్,పదోన్నతులు,బకాయిల చెల్లింపులు మొదలైనవి చాలా కాలంగా పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వీటిని వెంటనే విడుదల చేసి సమయానికి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.పీఆర్టియు మండల అధ్యక్షుడు సూరం వెంకటేష్ మాట్లాడుతూ డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జేఏసి నాయకులు హెచ్చరించారు.రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని వర్గాల ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లు అందరిని కలుపుకుని మరింత ఉధృతంగా ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామ్ రెడ్డి,పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి గోడల హరీష్, గౌరవ అధ్యక్షుడు రాఘవ రెడ్డి,అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లేష్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సత్యనారాయణరెడ్డి,కార్యదర్శి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి ఉస్మాన్,వేణుగోపాల్ రెడ్డి,మధుసూదన్, కల్వాల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు బషీర్,దామోదర్‌రెడ్డి, రవికుమార్,రాజు,అబ్దుల్ సలీం,శ్రీనివాసులు, శ్రీశైలం,శివశంకర్,యాదమ్మ,స్నేహ,విజయశ్రీ, కవిత, చంద్ర శేఖర్, శ్రీనివాసులు,నరేష్,నాగరాజు,రవికుమార్,జనార్ధన్,నాగరాజు, రఘువర్మ,సుశాంతి,పద్మలత,అనిల్ కుమార్,రమేష్‌గౌడ్,వెంకటయ్య, బాల్చేడ్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న దృశ్యం

దామరగిద్ద, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం దామరగిద్ద మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల తహసీల్దార్‌కు మెమోరాండం సమర్పించారు. ఈసందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలని,జూన్2, 2026లోపు పీఆర్సీ అమలు చేయాలని,పెండింగ్ బిల్లులను ఒకేసారి చెల్లించాలని కోరారు.అలాగే రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్‌ను రిటైర్మెంట్ వెంటనే అందించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ప్రకటించిన సీపీఎస్ రద్దును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం మండల తహసీల్దార్ తిరుపతయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కృష్ణారెడ్డి (ఎంఈఓ), ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల జిల్లా కో కన్వీనర్ రాంరెడ్డి, ఎ.సత్యనారాయణ రెడ్డి, రెడ్డప్ప, బాలాజీ, రమేష్, వెంకటప్ప, వెంకట నాయక్, మోహన్ రెడ్డి, పిడుగు నారాయణ, చందు జమన్, ఉసేనప్ప, విశ్వనాథ్, మాణిక్యప్ప, సుదర్శన్, కురుమూర్తి, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

నిరసన తెలియజేస్తున్న ఉపాధ్యాయ బృందం

తహసిల్దార్‌కు మెమోరాండం సమర్పిస్తున్న దృశ్యం

తహసిల్దార్‌కు మెమోరాండం అందజేస్తున్న ఉపాధ్యాయ పెన్షనర్లు

నిరసన తెలియజేస్తున్న టీజీఈజెఏసి

సమావేశంలో మాట్లాడుతున్న వరప్రసాద్ గౌడ్

వినతి పత్రం అందజేస్తున్న పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ

తహసిల్దార్‌కు మెమోరాండం అందజేస్తున్న దృశ్యం

తహసిల్దార్‌కు మెమోరాండం అందజేస్తున్న దృశ్యం

నాగార్జున, ప్రహ్లాద్ మండలం జేఏసి నాయకులు నరసింహ రాకేష్ అనిల్ రెడ్డి,రాజ్ గోపాల్,ఆంజనేయులు, వెంకటయ్య, నరసింహులు, వెంకటేష్, నరసింహ, రాము, రాజ ఆంజనేయులు, జగదీష్, రవీందర్ రెడ్డి, రవి, కుర్మయ్య, ప్రవర్ధన్ రెడ్డి, నర్సింహా, మానస, బస్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : తమ డిమాండ్ల పరిష్కారాన్ని కోరుతూ టీజీఈ జెఏసి పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులు భోజనం విరామంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. తహసీల్దార్ రాజుకు సంఘల నాయకులు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్సీ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, హెల్త్ కార్డుల జారీ, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరణ,నియామకమైన వారికి ఓపీఎస్ అమలు వంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు, పెండింగ్ అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను ఏకమొత్తంలో ఒకేసారి విడుదల చేయాలన్నారు. ఈ నిరసన వెంకటేష్ నాయక్,కిరణ్ కుమార్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, రాజేశ్వరి, రమేష్ రెడ్డి, కృష్ణవేణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ప్రారంభం

గద్వాల ఏప్రిల్ 17, ప్రభాతవార్త : గద్వాల్ లోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్‌ను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ. మీనాక్షి ,వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. డిగ్రీ కోర్సుల ప్రవేశాల కోసం తెలంగాణ ఉన్నతవిద్యామండలి దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

నోటిఫికేషన్ పత్రంతో అధ్యాపకులు

దోస్త్ (దీవీళిగి) ద్వారా ఉన్నత విద్యలో ప్రవేశాలు పొందదలచిన విద్యార్థులకు ఈ హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా పూర్తిగా ఉచితంగా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. దోస్త్ కోఆర్డినేటర్ పి. సురేష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు తమ ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ లింక్ చేసి ఉండాలని, అలాగే 10వ తరగతి మెమోలోని పేరు మరియు ఆధార్ కార్డులోని పేరు మధ్య ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని సూచించారు.దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్‌కు సంబంధించిన వివరాల కోసందోస్త్ కో ఆర్డినేటర్ పి.సురేష్ బాబును 9052250692 నంబర్‌లో సంప్రదించాలన్నారు.ఈకార్యక్రమంలో అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా చేసుకోవాలి

సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు

ఉప్పునుంతల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : పోస్టాఫీసు వారు అందిస్తున్న బీమా సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఉప్పునుంతల గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు కోరారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచు అవగాహన కల్పిస్తూ రూ.499 రూపాయలకు రూ.10 లక్షల ప్రమాద బీమా కల్పించారని గ్రామపంచాయతీ పరిధిలోని హమాలి సంఘం, గ్రామ పంచాయతీ సిబ్బందికి, తాపీ మేస్త్రీల సంఘం సభ్యులకు, డ్రైవర్ల

ఉప్పునుంతల గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు

యూనియన్ అసోసియేషన్ సభ్యుల కు, ఆటో యూనియన్, ఇటిసి వారికి పోస్ట్ ఆఫీస్ వారు అందిస్తున్న బీమా సౌకర్యం పట్ల గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు అవగాహన కల్పించారు. సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులుతో పాటు పోస్ట్ ఆఫీస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, అంతటి శేఖర్ గౌడ్‌లు ఉన్నారు.

మనీగిళ్లలో పోషణ పక్షం పోషణ్ అభియాన్ ..

పెద్దమందడి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : పెద్దమందడి మండల పరిధిలోని మణిగిల్ల గ్రామంలో పోషణ పక్షం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు ఆహార లోపం వల్ల ఎదుగుదల జ్ఞాపకశక్తి లోపం జరుగుతుందని కావున విద్యార్థులు మంచి పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని నిర్వహించడం జరిగింది. సక్రమంగా పోషక విలువలు చిరుధాన్యాలు,

మనిగిళ్ల గ్రామంలో పోషణ పక్షంపై ర్యాలీ

ప్లాస్టిక్ కవర్లో ఉన్న పదార్థాలు ఆహారం తినకూడదని మంచి చిరుధాన్యాలు తీసుకుంటే విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరూ పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని పెద్దలు చిన్నలు అందరూ తగువిధంగా పోషకాహారం ప్రతిరోజు తప్పనిసరిగా తీసుకోవాలని మన గ్రామంలో విద్యార్థుల ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, జానయ్య, అంగన్‌వాడీ టీచర్స్, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

ఉప్పునుంతల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉప్పునుంతల నుంచి కంసాని పల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో నిర్వహిస్తున్న రోడ్డు విస్తరణ పనులను రోడ్లు భవనాల శాఖ నాగర్ కర్నూల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ పరిశీలించారు. నాణ్యత ప్రమాణలతో కూడిన రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని ఈ ఈ వివరించారు.ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో నిర్మిస్తున్న రోడ్డు పనులు పూర్తి కాగానే జిల్లాలోని ఆదర్శంగా

రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఈ ఈ శ్రీధర్

నిలుస్తుందని పలువురు కొనియాడారు.వేగవంతంగా పనులు పూర్తిచేసేందుకు సదర్‌కాంట్రాక్టర్‌కు ఆదేశించినట్లు ఈఈ పేర్కొన్నారు.రోడ్డు విస్తరణపనులను పరిశీలించిన వారిలో రోడ్లు భవనాల శాఖ నాగర్‌కర్నూల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్‌తో పాటు అచ్చంపేట డివిజన్ డిప్యూటీ ఇంజనీర్ జలంధర్,గ్రామసర్పంచ్ చింతగాళ్ళశ్రీనివాసులు,మాజీఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహా రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఇంచార్జి అంతటి శేఖర్ గౌడ్, అర్‌అండ్‌బి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గోల్డెన్ అవర్ కాన్సెప్ట్‌పై అవగాహన సదస్సు

వడ్డేపల్లి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త: వడ్డేపల్లి ప్రాంతంలో 108 అంబులెన్స్ సేవల సిబ్బంది, శాంతి నగర్ ఎస్ఐ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గోల్డెన్ అవర్ కాన్సెప్ట్" పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ప్రమాదం లేదా అత్యవసర పరిస్థితి సంభవించిన వెంటనే మొదటి గంటను గోల్డెన్ అవర్"గా వ్యవహరిస్తారు.ఈసమయంలో బాధితునికి తక్షణ సముచిత వైద్య సహాయం అందించగలిగితే, ప్రాణాపాయ పరిస్థితుల నుండి రక్షి ంచే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి.ఈ కాన్సెప్ట్‌ను ప్రముఖ వైద్య నిపుణుడు డా. ఆడమ్ కౌలీ ప్రవేశ పెట్టిన విషయం గమనార్హం. ఈకార్యక్రమం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో

కాన్సెప్ట్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

తీసుకోవలసిన ప్రాథమిక వైద్య చర్యలు, రోగిని సురక్షితంగా తరలించే విధానం, సమయానికి అంబులెన్స్ సేవలను వినియోగించుకోవడం వంటి అంశాలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించబడింది. ఈ సదస్సులో శాంతినగర్ ఎస్ఐ నాగ శేఖర్ రెడ్డి, పోలీస్ శాఖ సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమాన్ని ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు నవీన్, సతీష్ సమర్థవంతంగా నిర్వహించారు.

బాధ్యతగా వాహనాలు నడపండి

మాగనూర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: రోడ్లపై వాహనాలు నడిపే వ్యక్తులు బాధ్యతగా వాహనాలు నడిపి ప్రాణాలను కాపాడుకోవాలని వాహనదారులకు పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రంలో మాగనూర్ పోలీసులు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పాటించాల్సిన నియమలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, పెద్ద వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ఎక్కడైనా యాక్సిడెంట్ జరిగితే ఒక్క గంట సమయంలో గోల్డెన్ టైంలో బాధితుడిని ఆస్పత్రి

అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కి తరలించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రమాదం ఎక్కడి నుంచి పొంచి వస్తుందో తెలియదు కనుక మన జాగ్రత్తలో మనం నియమాలు పాటిస్తూ ప్రమాదాలను నివారిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, డా.సునీల్ మెడికల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ మనన్, కృష్ణ ప్రసాద్, సాయి కుమార్, ఉమేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు వాకిటి శ్రీనివాసులుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఒక్క ప్రాణం కూడా పోకూడదు..

గోల్డెన్ అవర్‌ను కాపాడితేనే జీవితం:ఎస్పీ

గద్వాల ఏప్రిల్ 17, ప్రభాతవార్త : ఒక నిమిషం అప్రమత్తత, ఒక ప్రాణాన్ని కాపాడగలదని,ఒక నిర్లక్ష్యం.. ఒక కుటుంబాన్ని నాశనం చేయగలదని,ప్రాణాలను కాపాడటం కేవలం పోలీసుల పని కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావ్ అన్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని వజ్రా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన"అరైవ్ అలైవ్" కార్యక్రమంలో ముఖ్యతిథిగా హాజరైన ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సమావేశం కేవలం అవగాహన సమావేశం కాదని,ప్రాణాలను కాపాడే ప్రజా ఉద్యమంగా మారాలని,రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం ద్వారా అందరిలో మార్పు రావాలని ఆయన ఆకాంక్షించారు . వేదికపై నుంచి ఇచ్చిన సందేశం సభను కదిలించింది.నా గ్రామంలో యాక్సిడెంట్ వల్ల ఒక్క ప్రాణం కూడా పోకూడదు.. ఇది ప్రతి సర్పంచ్ తీర్మానంగా మారాలి" అని గట్టిగా పిలుపునిచ్చారు. గ్రామాల్లో హెల్మెట్ వినియోగాన్ని కచ్చితంగా అమలు చేయాలని, చిన్న వయస్సులో ట్రాక్టర్లు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద విషాదానికి కారణమవుతుంది" అని హెచ్చరించారు."గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రమాదం జరిగిన మొదటి గంటలోపు బాధితుడిని ఆసుపత్రికి చేర్చితే ప్రాణాలను

సి పి ఆర్ విధానాన్ని చేసి చూపిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. బాధితులను ఆసుపత్రికి తరలించే వారికి ఎటువంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేసి ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న"క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీమ్" గురించి వివరిస్తూ ప్రమాద బాధితుడిని ఆసుపత్రికి చేర్చిన వారికి ..25,000 ప్రోత్సాహకం, బాధితుడి చికిత్సకు1.5లక్షలవరకు ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.

ఎస్పీతో పాటు వైద్య నిపుణులు రాజు, షఫీ, అభినేష్‌ల బృందం ప్రమాదసమయంలో తీసుకోవాల్సిన అత్యవసర చర్యలను ప్రాక్టికల్‌గా వివరించారు.శ్వాసమార్గాలను సరిచేయడం,రక్తస్రావాన్ని అదుపులో పెట్టడం, వెంటనే అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడం, సీపీఆర్ విధానాన్ని ఎస్పీ స్వయంగాచేసి చూపించారు.ఈసందర్భంగా డీఎస్పీ వై.మొగులయ్య మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల పాత్ర అత్యంతకీలకమని,ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరు శ్రీను మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి అవగాహన పెంపొందితేనే నిజమైన మార్పు వస్తుందని సూచించారు. కార్యక్రమాన్ని సమన్వయం చేసిన ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ,"అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లి ప్రజల్లో ప్రాణ భద్రతపై స్థిరమైన అవగాహన కల్పించడమే లక్ష్యమని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనంపై పోలీస్ స్టేషన్‌కు ఎవరూ రావద్దని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచులు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రోడ్డు భద్రత పై ప్రమాణము చేస్తున్న పోలీస్ అధికారులు

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సమ్మె విరమింప చేయాలి : సిఐటియు నేత బి.జోషి

నారాయణపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ముందు జరుగుతున్న సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి కార్మికులకు మద్దతు తెలిపారు. పేట విద్యుత్ ఆర్టిజన్‌కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించి నిరవధిక సమ్మెను విరమింప చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బి.జోషి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయడం, ఏపీ ఎస్ఈబీ రూల్స్ అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సమ్మె 10వ రోజుకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణ మని విమర్శించారు. ఈసందర్భంగామాట్లాడుతూ ప్రజలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంలో ఆర్టిజన్ కార్మికులపాత్ర కీలకమన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కారమవ్వకపోవడం బాధాకరమని తెలిపారు.ప్రమాదాల్లో మృతిచెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు.సుప్రీంకోర్టు ఇచ్చిన సమానపనికి సమాన వేతనం" తీర్పును అమలు చేయాల ని డిమాండ్ చేశారు.సమ్మె పదోరోజుకు చేరినా ప్రభుత్వం మొండి గా వ్యవహరించడం సరైంది కాదన్నారు.

విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలలిపి మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బి. జోషి

ప్రజా పాలన అంటున్న ప్రభుత్వంలో న్యాయమైన డిమాండ్ల కోసం కార్మికులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ కార్మికుల న్యాయమైన పోరాటానికి సిఐటియు తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లానేత మోహన్ కూడా మద్దతు తెలిపారు.

జనగణన పకడ్బందీగా పూర్తి చేయాలి : ఆర్డీవో

బిజినేపల్లి,ఏప్రిల్17 ప్రభాతవార్త: జన గణన 2027ను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆర్డిఓ సురేష్ కుమార్ సంబంధిత అధికారులను అదేశించారు. తహసిల్దార్ కార్యాలయంలో జనగణన 2027 పై తాసిల్దార్ మునీరుద్దీన్ తో చర్చించారు. ఆర్డీవో మాట్లాడుతూ సెన్సెస్ చట్టం 1948 రాజ్యాంగ ప్రకారం ప్రభుత్వం జన గణన చేపడుతుందని తెలిపారు. చార్జర్ ఆఫీస ర్లుగా మండలాల తహసీల్దార్లు, అదనపు చార్జర్ ఆఫీసర్లుగా ఎంపీడీవోలు,ఉంటారని వెల్లడించారు. ఎన్యూమరేషన్ బ్లాక్‌లో దాదాపు 700 నుంచి 800మంది ప్రజలు ఉంటారని తెలిపారు. ఎన్యూమరేటర్, సూపర్‌వైజర్లు గా ఉపాధ్యాయులను నియమించారని తెలిపారు. ఐదుగురు ఎన్యూ మరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌లను నియమించనున్నట్లు వివరించారు. ప్రతి మండలానికి ఒక టెక్నికల్ సహాయకులను ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు.డిజిటల్ విధానంలో జరిగే మొదటిజనగణన అని వెల్లడించారు.ఈవిధానంలో ప్రజలు తమ వివరాలు పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే సదుపాయం ఉందని అన్నారు. మొదటి దశలో మే 11వతేదీ నుంచి జూన్9వ తేదీ వరకు నివాస గృహాల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027లో వ్యక్తుల వారీగా సమాచారం సేకరించాలని కోరారు. రాజ్యాంగం ప్రకారం జన గణన అనేది చాలా కీలకమైన అంశమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల రూపకల్పనకు, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేం దుకు జన గణన చాలా ఉపయోగపడుతుందన్నారు. ఆరోగ్య, అక్షరాస్యత, జనాభా, లింగ నిష్పత్తి, వలసలు, ఉపాధి నివాస స్థితి తదితర అంశాల వివరాలు జనగణనతో ప్రభుత్వం వద్ద ఉంటాయని వెల్లడించారు. దీంతో ప్రతి ప్రభుత్వ పనికి సంబంధించి ఈ వివరాలు కీలకమని స్పష్టం చేశారు. జన గణనలో పాల్గొని అధికారులు బాధ్యతాయుతంగా తమకు కేటాయించిన విధులను నిర్వర్తించాలని సూచించారు. అధికారులు వివ రాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు. రోజువారీ ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు. 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాలని తెలిపారు. మొదటి దశలో నివాస గృహాలతో పాటు అన్నిరకాల భవనాలు, కుటుంబ వివరాలను, రెండో దశలో వ్యక్తిగత వివరాల సేకరణ ఉంటుందన్నారు. అధికారులు, ఎన్యుమరేటర్లు సమన్వయంతో పనిచేయాలని, అధికారులు ప్రతీరోజు జనాభా గణన ప్రక్రియను సమీక్షి ంచాలని తెలిపారు.

తహసిల్దార్ తో చర్చిస్తున్న ఆర్డీఓ సురేష్ కుమార్

నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన ప్రభుత్వ ఉద్యోగులు

ఆర్డీఓకు వినతి పత్రం అందజేత

అచ్చంపేట, ఏప్రిల్ 17 ప్రభావాతవార్త: డిమాండ్ల సాధనకై నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే తుంగలో తొక్కిన విధానానికి నిరసనగా జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు రాష్ట్రవ్యాప్తంగా చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ముందుగా డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ యాదగిరికి అందించారు. ఉద్యోగ సమస్యల పరిష్కారం కోరుతూ మధ్యాహ్న భోజన విరామ సమయంలో రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిన రాష్ట్ర జేఏసీ నిరసన ప్రదర్శనలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొందాం హక్కులు సాధించుకుందాం. తెలంగాణ రెండవ పిఆర్సిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ తో పాటు 51 ఫిట్మెంట్ వెంటనే అమలు చేయాలి. 13వేల కోట్ల పరీక్షలకు ఉన్న ఉద్యోగుల మరియు పెన్షన్ల పెండింగ్ బిల్లులను ఏక మొత్తంలో ఒకేసారి విడుదల చేయాలి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఉద్యోగస్తులకు వెంటనే అమలు చేయాలి. సిపిఎస్ పద్ధతిని రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలి. ఉద్యోగస్తులకు హెల్త్ కార్డ్స్ అమలు చేయాలి. ప్రభుత్వం ముందు ఉంచిన 63 డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగ స్టేట్ అధికారుల ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర ప్రభుత్వానికి

ఆర్డీఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల మరో ఉద్యమానికి శ్రీకారం చుద్దామని ప్రభుత్వానికి హెచ్చరించారు. పోరాటాల ద్వారానే సాధించిన తెలంగాణలో ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్లను కూడా ఉద్యమాల ద్వారా పరిష్కరించుకుంటామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సైదులు, ఆర్ఐ శివకుమార్, గణేష్, లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ రావు, రాంలాల్ నాయక్, హనుమంత్, కంప శ్రీనివాసులు, రాములు, రామచంద్రారెడ్డి, నాగరాజు, అల్లాజీ, ఉమా శంకర్, చందర్, లలిత తదితరులు పాల్గొన్నారు.

గోల్డెన్ అవర్‌లో సహాయం చేస్తే ప్రాణాలు కాపాడవచ్చు:ఎస్ఐ

నారాయణ పేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : నారాయణపేట మండల పరిధిలోని మెడికల్ కాలేజ్ సమీపం, ఆపక్‌పల్లి చౌరస్తా వద్ద అంబులెన్స్ డ్రైవర్లు, వాహనదారులు మరియు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులను గోల్డెన్ అవర్" లోపు ఆసుపత్రికి తరలిస్తే వారి ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేట రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి తెలిపారు. ప్రాణాలతో సురక్షితంగా చేరుకోండి కార్యక్రమంలో భాగంగా ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ప్రమాదానికి గురైన వ్యక్తులను ఆలస్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి చేర్చడం అత్యంత కీలకమని చెప్పారు. సమయానికి చికిత్స అందితే ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు పెరుగుతాయని వివరించారు.అలాగే ప్రమాద బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి ఎలాంటి కేసులు లేదా విచారణలు ఉండవని స్పష్టం చేశారు. పోలీసులకు లేదా అంబులెన్స్ సిబ్బందికి సమాచారం ఇచ్చిన వారిపై కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఆపదలో సహాయం చేసిన మంచి మనసున్న వారిని ప్రోత్సహించేందుకు

ప్రతిజ్ఞ చేయిస్తున్న రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి

కేంద్ర ప్రభుత్వం రహ్ వీర్" పథకం కింద రూ.25,000 నగదు బహుమతి మరియు ప్రశంస పత్రం అందజేస్తుందని వెల్లడించారు. ప్రజలు బాధ్యతగా స్పందించి ప్రమాదాల సమయంలో వెంటనే సహాయం చేయాలని, ప్రాణాలను కాపాడే సేవలో భాగస్వాములు కావాలని ఎస్ఐ సతీష్ రెడ్డి కోరారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ప్రజలు, వాహనదారులు, అంబులెన్స్ డ్రైవర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ యాక్షన్ ప్లాన్ పథకాల నమోదు గడువు పెంపు

గద్వాల ఏప్రిల్ 17, ప్రభాతవార్త : ఎస్సీ యాక్షన్ ప్లాన్ క్రింద పాడి పశువుల పథకాల నమోదు గడువును ఈ నెల 23వ తేదీ వరకు పొడిగించినట్లు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. 2025.26 పథకాలలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో అర్హత కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువత కోసం అమలు చేస్తున్న ఎస్సీ యాక్షన్ ప్లాన్ పాడి పశువుల యూనిట్ల కోసం అర్హులైన అభ్యర్థులు ఈ నెల 23వ తేదీ లోపు ఎస్సీ కార్పొరేషన్ అధికారిక పోర్టల్ ఓబిఎంఎంఎస్ ద్వారా ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని, ఆన్లైన్ దరఖాస్తుతో పాటు అవసరమైన అన్ని పత్రాల జిరాక్స్ కాపీలను సంబంధిత మండల కేంద్రంలో రెండు సెట్లుగా సమర్పించాల్సిందిగా తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని తక్షణమే నమోదు చేసుకోవాలని కోరారు.

రోడ్డు భద్రతపై అవగాహన

సిపిఆర్ విధానం పై అవగాహన కల్పిస్తున్న డా. శిరీష

చిన్న చింతకుంట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాల్లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు పోలీసుశాఖ ఆధ్వర్యంలో డా.శిరీష సిబ్బంది సహకారంతో రోడ్డుప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ప్రథమచికిత్స,సిపిఆర్ ఆసుపత్రికి మెరుగైనవైద్యం నిమిత్తం తరలించే వాటిపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు.పోలీసులు ఆటో డ్రైవర్లు లైసెన్సులు, ఇన్సూరెన్స్, హెల్మెట్లు డ్రైవింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి, సిబ్బంది అవగాహన కల్పించారు.

నూతన సబ్‌స్టేషన్‌కు నేడు శ్రీకారం

దామరగిద్ద, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: దామరగిద్ద మండలం విఠలాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను నేడు ఉదయం 11:00 గంటలకు ప్రారంభించనున్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం శివారెడ్డి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మండలంలోని సర్పంచులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే. బాల్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ మొదటి విడత అడ్మిషన్ల ప్రారంభం

మద్దూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మద్దూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 15 నుండి మొదటి విడత దోస్త్ అడ్మిషన్లు ప్రారంభమైనట్టు కళాశాల ప్రిన్సిపల్ బి.కృష్ణారెడ్డి శుక్రవారం తెలిపారు.ఈఅవకాశం వచ్చే నెల7వ తారీఖు వరకు ఉంటుందన్నారు. కళాశాలలో బిఎ, బి.కామ్, బి.కామ్ కంప్యూటర్స్,బిఎస్ సి (ఎంపిసిఎస్,బిజడ్‌సి) కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు.అడ్మిషన్‌పొందిన ప్రతివిద్యార్థికి స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ సౌకర్యం ఉందన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

తహసిల్దారుకు వినతి పత్రం అందజేత

తహసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

చిన్న చింతకుంట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తపస్, పిఆర్‌టియు నాయకులు మాట్లాడుతూ పిఆర్సి, పెండింగ్ డీఏలు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం, ఉద్యోగులకు హెల్త్ స్కీం, సిపిఎస్ రద్దుతో పాటు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని వారి డిమాండ్ చేశారు. అనంతరం మండల తహసిల్దార్ ఎల్లన్నకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తపస్ అధ్యక్ష, కార్యదర్శులు కుమారస్వామి, వెంకట్ రాములు, పిఆర్‌టియు అధ్యక్ష ,కార్యదర్శులు నేపాల్, సాయి చరణ్ తో పాటు ఉపాధ్యాయులు ఉదయ్ భాస్కర్,నాగరాజు,తిరుపతయ్య,రాధమ్మ,సిద్ధార్థ, కౌసల్య ,సల్మాన్, మహేందర్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, స్నేహిత, దస్తయ్య, శ్రీనివాసులు, సుమలత ఉన్నారు.

భూత్పూర్‌లో విత్తన ప్రాసెసింగ్ యూనిట్ల తనిఖీ

-పలు విత్తన శుద్ధి కేంద్రాలను తనిఖీ చేసిన వ్యవసాయాధికారులు

సోన సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్‌లో విత్తన బ్యాగులను తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారులు

భూత్పూర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : జిల్లా వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో వ్యవసాయాధికారుల బృందం శుక్రవారం భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాల్లోని పలు విత్తన శుద్ధి(ప్రాసెసింగ్) యూనిట్లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని వసంత సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్, సోన ప్రాసెసింగ్ సీడ్స్ యూనిట్, సికాస్పి సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్, సుదివ్వ సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్, సాయితేజ సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్, సాయి భవ్య సీడ్స్ ప్రాసెసింగ్‌యూనిట్, గోపీకృష్ణ సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్, విశాల్ కాటన్ జిన్నింగ్‌యూనిట్, ఆధ్యా సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్, మా అగ్రి బయోటెక్ తదిదర విత్తన శుద్ధి, ప్రాసెసింగ్ యూనిట్లలో తనిఖీ బృందాలు విత్తన శుద్ధిప్రక్రియలకుసంబంధించిన ప్రాసెసింగ్ రికార్డులు, రిజిష్టర్లు, విత్తన నాణ్యతలు, రికార్డులు, స్టాక్ రిజిష్టర్లు, డీసీలు, టీసీలు, డెస్పాచ్ రికార్డుల్ని పరిశీలించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఏడీఏరాంగోపాల్, దేవరకద్ర ఏడీఏ రాజేందర్ అగర్వాల్, నవాబ్‌పేట ఏడీఏ మాధవి, భూత్పూర్ మండల వ్యవసాయాధికారి మురళీధర్‌ఇతర మండలాల వ్యవసాయాదికారులు పాల్గొన్నారు.

వనపర్తిలో నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లకు అభినందన సభ

పెద్దమందడి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలో ఇటీవల నూతనంగా గెలుపొందిన సర్పంచులు ఉప సర్పంచులు కౌన్సిలర్లకు అభినందన సభను నిర్వహించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 19 తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రజాప్రతినిధులు నాయకులు బంజారా సమాజానికి చెందిన ప్రతినిధులు పెద్ద ఎత్తునపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సభకు వనపర్తి అడిషనల్ కలెక్టర్ కిమ్యా నాయక్, వనపర్తి డిసిఆర్‌పి డిఎస్పి బాలాజీ నాయక్, వనపర్తి డిపిఆర్‌ఓ సీతారాం నాయక్, మల్కాజ్గిరి డబ్ల్యు సి ఎస్ ఈవో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సూర్యనాయక్, ఎంబిబిఎస్‌ఎంఎస్ జనరల్‌సర్జన్ డా.సక్రునాయక్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అదేవిధంగాఓయూ జెఎస్సి అధ్యక్షుడు సంపత్ నాయక్ తెలంగాణ గిరిజన సంఘాల జేఏసీ అధ్యక్షుడు అశోక్ రాథోడ్, ఖిల్లాఘనపూర్ మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్, వనపర్తి మాజీ ఎంపీపీ శంకర్‌నాయక్, వనపర్తి మాజి జడ్పిటిసి ధర్మానాయక్, గిరిజన సేవా సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు చంద్రనాయక్, గిరిజన ఉద్యోగుల సంఘాల వనపర్తి జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జాతీయ ఇన్చార్జ్ రాజ్ కుమార్, బంజారా గిరిజనవిద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు శివనాయక్, గిరిజన సీనియర్ నాయకులు చంద్రశేఖర్ నాయక్, జాతరనాయక్ తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం ద్వారా నూతన ప్రజా ప్రతినిధులను అభినందిస్తూ సమాజాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిస్తున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చెక్కును అందజేసిన ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి

పెద్దమందడి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: పెద్దమందడి మండలం పరిధిలోని చిన్నమందర గ్రామానికి చెందిన వడ్డేవాటి భూషణం భార్య బుచ్చమ్మ క్యాన్సర్‌తో అనారోగ్యం కారణంగా ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ సిఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.60000 చెక్కును వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం బాధితురాలికి అందజేసినట్టు ఉప సర్పంచ్ వాకిటి రవి తెలిపారు. చికిత్స ఖర్చులుఅధికంగా అయ్యాయని గ్రామ కార్యకర్తలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ప్రత్యేకంగా ఎమ్మెల్యే సిఫారసుతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి అదనంగా రూపాయలు 1,35,000 మంజూరు చేయించారు. దీంతో మొత్తం రూ.1,95,000 ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి అందినట్లు తెలిపారు. ఈ సహాయంపై బాధితురాలుబుచ్చమ్మ, ఆమె కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

మహబూబ్‌నగర్, ఏప్రిల్17, ప్రభాతవార్త: జూన్ 2 నాటికి పిఆర్‌సీ అమలు పెండింగ్ డిఏ విడుదల ,రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్స్ క్లియరెన్స్, సిపిఎస్‌రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరణ, 61 సంవత్సరాలు నిండిన వీఆర్‌ఏల వారసత్వ సమస్య, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు తదితర సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ అండ్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ)సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సీరామ్‌కు టీజీఈ జేఏసీతరఫున వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిజిటిఏ, టిజిఆర్‌ఎస్‌ఎ, టిపియుఎస్, టిజిసిపిఎస్‌ఇయు, ఇతర టిజిఈజేఎసి భాగస్వామ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

తాటికొండ అంగన్‌వాడీలో పిల్లలకు గ్రాడ్యుయేషన్

భూత్పూర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: విద్యార్థుల్లో గ్రాడ్యుయేషన్ ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్యార్థులకే కాదు అంగన్‌వాడీకి వెళ్లే చిన్నారులకు శుక్రవారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ ఎంతో ముచ్చటగొల్పింది. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారుల తల్లితండ్రులతో పాటు పలువురు చూపరుల్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి సీడీపీఓ జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లు, మెడల్స్‌ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, డిప్యూటీ సర్పంచి డిరాములు, అంగన్‌వాడీ టీచర్లు ,కార్యకర్తలు, గామస్తులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల డిమాండ్లు పరిష్కరించాలి

జడ్చర్ల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిఇజెఎసి) ఆధ్వర్యంలో శుక్రవారం జడ్చర్ల మండల తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ 2వ తేదీ నాటికి పిఆర్‌సి అమలు చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే క్లియర్ చేయాలి, ఇహెచ్‌ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్) వెంటనే అమలు చేయాలి, సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) పునరుద్ధరించాలి, పెండింగ్లో ఉన్న డిఎలను విడుదల చేయాలనే తదితరుల డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ జడ్చర్ల మండలం ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, సంఘం నాయకులు, రిటైర్డ్ ఉద్యోగ సంఘనాయకులు, తహాసిల్దార్ నర్సింగరావు, తిరుపతయ్య, సుధాకర్ రెడ్డి, శంకర్, బాబురీ సత్యనారాయణ, కృష్ణ, రాజశేఖర్ రెడ్డి, జి.నరేష్, మారుతి నారాయణ, టి.తిరుపతి రెడ్డి, మన్యం, శశిరేఖ, భాగ్యమ్మ, స్నేహలత, అర్చన, హిమబిందు, శ్రీనివాసులు, యాదయ్య, గోపాల్, నాగరాజు, జనార్ధన్ రెడ్డి, పాండురంగ చారి, కృష్ణా నాయక్, రిటైర్డ్ నయీముద్దీన్, యుగంధర్, బుచ్చా రెడ్డి, జయరాజు ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు..

దేవరకద్ర, కౌకుంట్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట..

ఉద్యోగ, ఉపాధ్యాయుల నిరసన ప్రదర్శన

కౌకుంట్ల ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

దేవరకద్ర, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిజిఈ జెఎసి ఇచ్చిన పిలుపు మేరకు కౌకుంట్ల, దేవరకద్ర తహసిల్దార్ కార్యాలయల ఎదుట ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేశారు. టిజి ఈజెఎసి కి భాగస్వామ్య సంఘాలకు చెందిన పి ఆర్‌టియు టిఎస్, టిఎస్ యుటి ఫ్, తపస్, ఎస్‌ఎల్‌టిఎ, డిటిఎఫ్, టియుటియఫ్‌కు చెందిన నాయకులు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి డిమాండ్ల సాధనకు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జూన్2లోగా 51 శాతం ఫిట్మెంట్‌తో పిఆర్‌సి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను, బకాయి పడిన ఎలను సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సి పి ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను అమలు చేయాలని, మే ఒకటి నుంచి ఈ హెచ్‌ఎస్ ను అమలు చేయాలని, డిఎస్‌సి 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ను వర్తింప జేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అవుకుంట్ల తహసిల్దార్ సుందర రాజుకు, దేవరకద్ర తహసిల్దార్ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ సంతోష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల మండల, జిల్లా రాష్ట్ర బాధ్యులు, టీఎన్జీవో ఖదీర్, ప్రెసిడెంట్ పురేందర్ రెడ్డి, హెచ్‌ఎం ఎంపీపీ ఎస్ పుట్టపల్లి, జనరల్ సెక్రెటరీ మైనుద్దీన్ ఎంపిపిఎస్ దాసర్ పల్లి, డిపి యూఎస్ కౌకుంట్ల ప్రెసిడెంట్ తిప్పారెడ్డి, ఎంపీపీ ఎస్ ఇస్రంపల్లి, జనరల్ సెక్రెటరీ నర్సిలు, ఎంపీపీ ఎస్ దాసర్ పల్లి, ధనంజయ్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ, కౌకుంట్ల ఎంపీ ఓరమేష్ ,పంచాయతీ కార్యదర్శి బుచ్చన్న, కౌకుంట జిల్లా పరిషత్ ఉపాధ్యాయ బృందం, మరియు రఘువర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్, అశ్విని చంద్ర శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, కవిత, శంకర్ నాయక్, కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్, టి.నాగేశ్వర్ రెడ్డి, సుదర్శన్, శ్రీనివాస్‌గౌడ్, గౌరి శంకర్, సృజన, గోపిశంకర్, అహ్మద్ బిన్‌ఇసాక్, కిన్నెర నర్సిములు పాల్గొన్నారు.

మద్యపాన నిషేధంపై నడుంబిగించిన నారిమణి

రోడెక్కిన ప్రజాప్రతినిధులు

పెనిమిళ్ళలో మద్యపానం నిషేధంపై ఆందోళన చేపట్టిన గ్రామ సర్పంచ్ మెడసాని శ్రీలత విజేందర్ రెడ్డి (ఫైల్)

ఉప్పునుంతల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: గ్రామాలలో ప్రథమ పౌరుడు గ్రామ సర్పంచ్, గ్రామ సర్పంచు సహకారంతో గ్రామాభివృద్ధి తోడ్పాటు అందిస్తామని నాయకులు, అధికారులు సభలు సమావేశాలు జరిగినప్పుడు హామీలుస్తుంటారు. కానీ మండలంలో దానికి విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్న తీరు పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పెనిమెళ్ళ గ్రామ సర్పంచ్ మెడ సాని శ్రీలత విజేందర్‌రెడ్డి తమ గ్రామంలోమద్యపానానికి వ్యతిరేకంగా నడం బిగించిన సంబంధిత ఎక్సైజ్ అధికారులకు చీమకుట్టినట్లు లేదని చెప్పవచ్చు. శ్రీశైలం హైదరాబాద్ ప్రధానరహదారిలో ఉన్న వెల్టూర్ స్టేజి సమీపంలో నడుస్తున్న మద్యం షాపు నుంచి గ్రామాల్లోకి వందల సంఖ్యలో ఉన్న బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు. గ్రామాలలో యువకులు, తాగుబోతుల బెడద, బెల్ట్ షాపుల వద్ద విచ్చలవిడిగా మద్యం సేవించి రోడ్లపై అడ్డంగా వాహనాలు నిలిపి, పాదచారులు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని గురువారం ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సమావేశంలో ఏకంగా పెనిమిళ్ళ సర్పంచు మెడ సాని శ్రీలత విజేందర్ రెడ్డి డిఆర్‌డిఓ పిడి చిన్న ఓబులేష్ ముందు ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డికి విన్నవించుకున్నారు. తాము గ్రామంలోబెల్ట్‌షాపులు రద్దు చేయాలని, మద్యపానం నిషేధంపై నిర్వహిస్తున్న ఆందోళనకు కనీసం పోలీస్ వారు సహకరించాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ పెంచాలని సర్పంచ్ సమావేశంలో ఎస్సైకి విన్నవించుకున్నారు. మండలంలో ఎక్సైజ్ శాఖ అధికారులు మొక్కుబడి దాడులు నిర్వహించి పట్టుకున్నట్లు చేసి అమ్యామాలు సారిపుచ్చు కుంటున్నారనీ తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మండలంలోని ఉప్పరిపల్లి గ్రామంలో అవగాహన సదస్సునిర్వహించారు. మండలంలో27 గ్రామ పంచాయతీలో ఉండగా కేవలంఉప్పరిపల్లి గ్రామం వరకే పరిమితం అయ్యారు. మండలంలో విచ్చలవిడిగా నాటుసారా, నల్లబెల్లం విక్రయాలు జరుగుతున్నాయి. గ్రామాలలో బెల్ట్ షాపుల బెడద అంతాఇంతా కాదని చెప్పవచ్చు. ప్రభుత్వ నిబంధనల మేరకు గుడి, మజీద్ సమీపంలో మద్యం విక్రయాలు కొనసాగించవద్దని నిబంధనలను ఉన్నప్పటికీ ఉప్పునుంతల మండల ఎక్సైజ్ అధికారుల అలసత్వంతో విచ్చలవిడిగా బెల్టు షాపులు కొనసాగుతున్నపట్టించుకున్నపాపాన పోలేదని ఏకంగా ప్రజాప్రతి నిధులు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు చొరవ తీసుకొని మండలంలోని పెనిమిళ్ళ గ్రామ సర్పంచ్ మెడ సాని శ్రీలత విజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మద్యపాన నిషేధ కార్యక్ర మానికి ఎంతవరకు సహకరిస్తారని అన్నది ఎదురు చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బూత్ స్థాయిలో పార్టీ పటిష్టానికి చర్యలు

బిజెపి రాష్ట్ర నేత లక్ష్మీకాంత్‌రెడ్డి

నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు

ఆత్మకూర్ ఏప్రిల్17, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీని బూత్‌స్థాయిలో పటిష్టపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాగరావు నామాజీ తదితరులు వెల్లడించారు. మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయ కమ్యూనిటీ హాల్లో గత రెండు రోజులుగా కొనసాగుతున్న పండిట్ దీన దయాల్ ప్రశిక్షణ ముగింపు సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబో యే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా బూత్ స్థాయి లెవల్లో ప్రతి కార్యకర్త వీర సైనికుడి లాగా పని చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ఆయన దేశంలో మహిళలకు పెద్దపీటవేసిఎందుకు ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న ప్రయత్నాలను విపక్షాలు అడ్డుకునేందుకు చేస్తున్న ప్రయత్నం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలో భక్తనియోజకవర్గం పూర్తిగా వెనుక బడిన విషయాన్ని గుర్తించి బిజెపి ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఆత్మకూరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని ప్రకటనలు గుప్పించి నప్పటికీ ఆచరణలో మాత్రం చర్యలు చేపట్టడం లేదని వారు తీవ్రస్థాయి లో విమర్శించారు. అమర్ చింత పట్టణంలో దాదాపు 60 వేల మంది రైతులు ఖాతాలు కలిగి ఉన్నప్పటికీ కేవలం ఒకే బ్యాంకు ప్రజలకు అందు బాటులో ఉండడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా వారు పేర్కొన్నారు. నర్వ మండల కేంద్రంలోసైతం ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పి మాట తప్పిన ప్రజా ప్రతినిధులకు తగిన విధంగా బుద్ధి చెప్పాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షులు సత్యయాదవ్ మాజీ అధ్యక్షులు పగడాల శ్రీనివాస్ అమరచింత, ఆత్మకూర్, నర్వ మండలాల బిజెపి పార్టీ అధ్యక్షులు మంగ లావణ్య, మండల సురేష్, అశోక్‌గోపాల్ యాదవ్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహార్‌గౌడ్ మేరవరాజు తదితరులతో పాటుగా ఆత్మకూరుమున్సిపల్ కౌన్సిలర్లుజిందే జ్యోతిశ్రీనివాస్ భరత్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొరెల్లి సురేష్

ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో అస్సాం సీఎంపై ఫిర్యాదు చేసిన బొరెల్లి సురేష్

కొల్లాపూర్, ఏప్రిల్17 ప్రభాతవార్త: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై వివక్షపూరిత, అనుచిత వ్యాఖ్యలు చేసిన అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వాస్ శర్మపై తక్షణమే ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొరెల్లి సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో అస్సాం సీఎంపై ఫిర్యాదు చేశారు. వారం రోజుల క్రితం అస్సాం సీఎం హిమంత బిశ్వాస్ శర్మ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేని ఉద్దేశించి కులవివక్షకు దారితీసే విధంగా అవమానకర వ్యాఖ్యలు చేయడం అన్యాయమని రవి అన్నారు. ఖర్గేను పిచ్చివాడు", పాతాళలోకం నుంచి వచ్చినవాడు"అంటూ ఎద్దేవా చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలా కులాలు, మతాల పేరుతో వివక్షను రెచ్చగొట్టి, ఆపునాదులపై విద్వేష రాజకీయాలు నడపడం కొందరికి అలవాటైందని ఆయన విమర్శించారు. ఇది కేవలం ఒక నాయకుడిపై చేసిన విమర్శ మాత్రమే కాకుండా, ఒక సమాజాన్ని అవమానించే చర్యగా భావించాలన్నారు. కులాల మధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ లాభాలు పొందాలనే ప్రయత్నం చేసే హిమంత బిశ్వాస్ శర్మలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఏఐసీసీ అధ్యక్షులు, ప్రతిపక్ష నేతపై చేసిన అవమానకర వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, యావత్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రవి డిమాండ్ చేశారు. అంతేకాకుండా, హిమంత బిశ్వాస్ శర్మపై అన్ని దళిత సంఘాలు, ప్రజా సంఘాలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయాలని బొరెల్లి సురేష్ పిలుపునిచ్చారు. వారితో పాటు బిఎస్‌ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మొగిలిగిద్ద ప్రసాద్, ఓయూ అధ్యక్షులు కల్వకుర్తి శ్రీశైలం, ఉపాధ్యక్షులు ఆరె కంటి శ్రీకాంత్ ఉన్నారు.

ఎస్టీల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించవద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్ని వివరాలు అడిగారు. అదే విధంగా గత 5 సంవత్సరాలుగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎన్ని సాధారణ డెలివరీ లు, సీ జెరియన్ లు ఎన్ని, ఇందులో మాతృ, శిశు మరణాలు ఎన్ని నివేదిక అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. ప్రైవేటు ఆసుపత్రులను జిల్లా వైద్య అధికారి రెగ్యులర్‌గా తనిఖీ చేయాలని ఆదేశించారు. హన్వాడ మండలం రాము నాయక్ తండా లో గత 7 సంవత్సరం ల నుండి ఆశా వర్కర్ లేరని గ్రామంలో తెలిపారని, ఈ విషయం వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఎస్.టి.లపై అత్యాచార కేసుల్లో కేసు నమోదు జరిగిన వెంటనే పరిహారం 25 వేలు అందించాలని, కేసు తీవ్రతననుసరించి బాధితులకు రాజ్యాంగ పరంగా కల్పించిన పరిహారం జాప్యం లేకుండా అందించాలని కలెక్టర్‌కు సంచించారు. సమావేశంలో ఎస్.పి.డిజానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, జాతీయ ఎస్.టి.కమిషన్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు. లాల్యా నాయక్ తండా, రాము నాయక్ తండాలలో ఎస్. టీ కమిషన్ సభ్యులు పర్యటన, గ్రామ సభల నిర్వహజిల్లా లో మహబూబ్‌నగర్ రూరల్ మండలం, లాల్యా నాయక్ తండా, హన్వాడ మండలంరాము నాయక్ తండా లలో ఎస్. టీ కమిషన్ సభ్యులు పర్యటించి, గ్రామ సభల నిర్వహించి ప్రజల సమస్యలు విని అధికారులకు సూచనలు చేశారు. లాల్యా నాయక్ తండా లో రోడ్డు పనులు గత 20 సంవత్సరాలుగా కావటం లేదని సర్పంచ్ ప్రతాప్ నాయక్ తెలుపగా రోడ్డు పనులు మొదలు పెట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దూరంగా ఉందని తెలుపగా జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలం ఉంటే పాఠశాల నిర్మాణం కు ప్రతిపాదనలు పంపిస్తానని తెలిపారు. పర్యటనలో ఆయన వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్‌పి సిఈఓ వెంకట రెడ్డి, డిఈఓ ప్రవీణ్ కుమార్, డిఆర్‌డిఓ నర్సింహులు, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, లాల్యా నాయక్ తండా సర్పంచ్ ప్రతాప్ నాయక్, రాము నాయక్ తండా సర్పంచ్ జ్యోతమ్మ, మండల, గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా కమిటీ సభ్యులు వర్సెస్ గ్రామ పెద్దలు

గ్రామ పెద్దలు కలెక్టరుకు సమస్యను వివరిస్తున్న దృశ్యం (ఫైల్)

(మొదటి పేజీ తరువాయి)

రెండు టీపీస్ పాఠశాలలను పర్యవేక్షణ చేయాలి. కాని టీపీస్ వంగూరు కన్వినర్, అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్, కమిటీ కుమ్మక్కై ఏకపక్షంగా తీర్మానాలు చేసి పనులు చేస్తున్నారు. టీపీస్‌లో జరిగే నియామకాలు తమ అనునాయులకు ఇచ్చుకుంటున్నారు. విద్యా సంవత్సరం ముగుస్తున్న ఇప్పటి వరకు స్కూల్ బస్సు రాలేదు. ఈ పాఠశాలకు మిగతా పాఠశాలల కంటే ఎక్కువ స్థలం 12 ఎకరాలు ఉన్నది. ఈ స్థలం వంగూరు ఆరాధ్య దేవత గెల్వాలాంభ దేవాలయం దగ్గరగా ఉన్నది. ప్రతిసంవత్సరం శ్రావణ మాసంలో బోనాలు పెద్ద ఎత్తున జరుగుతాయి. కావున జాతర సమయం భక్తుల రాక పోకలకువీలుగా కొంత స్థలాన్ని విడిచి కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయాలని గ్రామ పంచాయతీ మరియు గ్రామ పెద్దలు స్కూల్ యాజమాన్యాన్ని కోరినారు. కాని కన్వినర్, అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ కమిటీ సభ్యులను గ్రామ పెద్దలపైకి ఉసికొల్పి గొడవలు సృష్టిం చారు. గురువారం జిల్లా కలెక్టర్ వంగూరు మండల కేంద్రంలో ఓ సమావేశానికి హాజరైన సందర్భంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రహరి గోడ నిర్మాణపై గ్రామ పెద్దలు చర్చించారు. స్థానిక తహసిల్దార్ ఈప్రహరీ కూడా నిర్మాణం వివాదంపై స్పష్టత తీసుకొచ్చి నిర్ణయించాలని సూచించారు. శుక్రవారం గ్రామ పెద్దలు గ్రామ దేవత శ్రీ గెల్వాలాంబ మాత ఉత్సవాల సమయంలో ఇబ్బందులు ఏర్పడతాయని ఇప్పుడు నిర్మించే స్థలం నుంచి కొంచెం దూరంగా నిర్మించాలని అధికారులకు విన్నవించిన మొండికేశారు. ఎస్‌ఎంసి కమిటీ సభ్యుల తీర్మానమే తుది నిర్ణయం కావడంతో ఎస్‌ఎంసి కమిటీసభ్యులు గ్రామస్తుల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. పాఠశాల నిర్మాణం అందరికీ ఆమోదం అయినప్పటికీ గ్రామంలోనిర్వహించే ఉత్సవాలకు ఇబ్బందులు కలవ కుండా ప్రహరీ గోడను నిర్మించాలనివిన్నవించినప్పటికీ గ్రామస్తుల మాటలను పెడవడం పెట్టడంతో ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చి సంఘటన స్థలానికి పిలిపించి విషయం అర్థమయ్యేలా విన్నవించడంతో కొలిక్కి వచ్చింది. గ్రామ అభివృద్ధిలో భాగంగా పాఠశాల నిర్మాణానికి గ్రామ పెద్దల సహకారంతో నిర్మిస్తున్నప్పటికీ ప్రహరి కూడా మాత్రం రోడ్డుకి కొంచెం దూరంలో నిర్మించాలని విషయమై తీరస్థాయికి చేరింది. కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఇతర స్థాయిలో వారు మొండికేయడంతో పరిస్థితి చేయి దాటే వరకు వచ్చింది. గ్రామస్తుల సౌకర్యార్థం అభివృద్ధి చేయాల్సిన అధికారులే తమ ఇష్టానుసారంగానిర్మాణాలు చేపడితే ఏమిటని గ్రామస్తులు ప్రశ్నించారు. గ్రామస్తుల కోరికమేరకు నిర్మాణాలు చేపట్టి గ్రామ అభివృద్ధికితోడ్పడుతారో లేక ఘర్షణకు పాల్పడతారు వేచి చూడాల్సిందే.

అంబేద్కర్ ఆశలను కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి)

స్థాయిలో స్థిర పడాలని ఆకాంక్షించారు. టిసిఎల్ ద్వారా యూజీ పీజీ కోర్స్ చదు వుతున్న విద్యార్థులు ప్రస్తుతానికి 32వేల మంది విద్యార్థులు ఆన్ రోల్ అయ్యారని ఇంకా కొంతమంది వారి యొక్క పేరు నమోదు చేసుకుంటున్నారని సూచించారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో 70 శాతం విద్యార్థినులు చదువుకుంటున్నారు అంటే ఇది జ్యోతిరావు పూలే కృషి అని చెప్పక తప్పదు అన్నారు. మల్లెపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ లిటరసీ, నాలెడ్జ్, స్కిల్స్, మోరల్స్, వాల్యూస్ చాలా అవసరం అన్నారు. డా. బి.ఆర్ అంబేద్కర్1946లో ప్రజలకు కొన్ని సౌకర్యాలు కల్పించాలని పసునూరి రవీందర్ మాట్లాడుతూ ఏప్రిల్ 5,11, 14 మహనీ యుల జయంతి ఉత్సవాలను జరపడం చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ॥ పి రమేష్ బాబు, బీసీ సెల్ డైరెక్టర్ డా. కె. ప్రవీణ, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డా.నాగం కుమారస్వామి, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.ఎన్.చంద్ర కిరణ్, యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డా.డి. మధుసూదన్ రెడ్డి, ఫార్మసికళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రవికాంత్, న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డా.జె.మాలవి, కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్‌డా.ఏ.కరుణాకర్ రెడ్డి, గద్వాల్ పీజీ సెంటర్ ప్రిన్సిపల్ చవ్వా వెంకట్ రెడ్డి, డా.ఎండి నూర్జహాన్, డా.కెరాజ్ కుమార్, డా.అంకం భాస్కర్, న్యాయ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.వి.భూమయ్య, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా.ఎస్.ఎన్ అర్జున్ కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. ఎస్. రవికుమార్ యూనివర్సిటీపీఆర్‌ఓ డా.ఎం.గాలెన్న, డా.విజయభాస్కర్, డా.ఎం.జ్ఞానేశ్వర్, డా.బి .రవీందర్ గౌడ్, నాన్ టీచింగ్ ప్రెసిడెంట్ రామ్మోహన్ జి, విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అసమానతల నివారణ చర్యలు వెంటనే చేపట్టాలి

పాలమూరు అధ్యయన వేదిక డిమాండ్

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: కులాల వారిగా ప్రభుత్వం లెక్కలు చెప్పిందని, ఇక వెంటనే సామాజిక అసమానతలు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి డిమాండ్ చేశారు. భూములు, సహజవనరులు కొద్ది కులాల చేతిలో బందీగా ఉన్నాయని, ఈ అసమానతల వల్ల రాష్ట్ర ప్రగతి వెనుకపట్టు పడుతున్నదని తెలిపారు. వెనుకబడిన కులాల వారికి రాజకీయ ప్రాతినిధ్యంలేదని, విద్య ,ఆరోగ్యం, నివాసం, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక సహజ వనరులు అందకపోతే ఈ ప్రజలు ఎలా బాగుపడతారని ప్రశ్నించారు. ఇదిముమ్మాటికి ప్రభుత్వాల వైఫల్య మీనని, దశాబ్దాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాల, వర్గాల ప్రజలు దశాబ్దాలుగా అనేక పోరాటాలు చేస్తున్నారు. ప్రతి సందర్భంలో వారిని మభ్య పెడుతున్నారు తప్పవారి అభ్యున్నతికి పాటుపడడం లేదని విమర్శించారు. అన్ని జీవన రంగాల్లో అసమానతలునివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూములు, సహజ వనరులు పునః పంపిణీ చేయాలని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు స్థానికేతరుల పాలు కాకుండా చట్టపరంగా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

పోస్టల్ సేవింగ్స్ డే అవగాహన కార్యక్రమం

మక్తల్ టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: మక్తల్ శాఖ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ మాట్లాడుతూ చిన్న పిల్లలకు పొదుపు ఎలా చేసుకోవాలి, ముఖ్యంగా ఆడపిల్లలకు ప్రధాన మంత్రి సుకన్య సంయోజన పథకం ద్వారా ఏ విధంగా మనం ఆడపిల్లలకు లబ్ధి పొందుతారు అనే విషయాన్ని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. పోస్టుమాస్టర్ రాజేష్ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేయడం వలన కలిగే ప్రయోజనాల గురించి కూడా వివరించడం జరిగింది. పోస్టాఫీస్ లో ఆర్డీలు, ఎఫ్‌డిలు, సేవింగ్స్, చాలా పథకాలు ఉన్నాయని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ పోస్ట్ అధికారి రాజేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ, చిన్నారులు, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

- బాచారం గ్రామ శివారులో బైక్, బొలేరో వాహనం ఢీ
- అక్కడిక్కడే ఇద్దరు వ్యక్తులు మృతి, ఒకరికి గాయాలు

కొల్లాపూర్, ఏప్రిల్17, ప్రభాతవార్త: బైక్ బొలేరో వాహనం ఢీ…అక్కడిక్కడే మృతి చెందిన ఇద్దరు వ్యక్తులు ఒకరికి గాయాలు అయిన సంఘటన చోటు చేసుకుంది. పెద్దకొత్తపల్లి మండలం బాచారం గ్రామ శివారు ప్రాంతంలో శుక్రవారం రాత్రి మామిడికాయల బొలేరో వాహనంనం.(ఏపీ 31టి 5927)దానికిఎదురుగా వచ్చిన బైక్ ఢీ కొన్న వెంటనే బైక్ కాలిపోయింది. అక్కడి అక్కడిక్కడే ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఒకరికి తీవ్ర గాయాలు కాగా నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా తరలించారు. బొలేరో వాహన డ్రైవర్ పరారీలో ఉన్నాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.